GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 28-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ

- వ్యవసాయ మోటార్లనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న దొంగలు
- కేబుల్ వైర్ల దొంగలతో అన్నదాతల ఆందోళన

క్రైమ్ మిరర్, పాలకీడు

వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్ల చోరీలు ఆడేతన తీవ్ర కలకలన రేమతున్నాయి. పంటలకు నీరందించే కీలక సమయంలో దొంగలు పొలాల వద్ద ఉన్న మోటార్లను, రాగి వైర్లను అపహరిస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో రీ-సర్వేల కలకలం...!

- రంగంలోకి దిగినా ఆర్డీవో అధికారులకు కీలకమైన ఆదేశాలు...!
- రికార్డులు మాయం.. సరిహద్దులు గల్లంతు.. ఫిర్యాదుల వెల్లువ..!
- అధికారులకు ఆర్డీవో వార్నింగ్ - ఎన్ఓపీ తప్పేతే చర్యలు తప్పవు..!
- ప్రజలకు భరోసా... దొంగలకు హెచ్చరిక...?



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)

కందుకూరు రెవెన్యూ డివిజన్ లో రీ-సర్వే పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఎట్టకేలకు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి కన్నెర్ర చేశారు.

రీ-సర్వేలో రికార్డుల తారుమారు, సరిహద్దుల వివాదాలు, ఫిర్యాదులపై చర్యలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహంలో ఉన్నాదు. ఈ నేపథ్యంలో కందుకూరు ఆర్డీవో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.





బొక్కలగుట్టలో పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

రూ.25,890 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం

రామకృష్ణాపూర్, (క్రైమ్ మిర్రర్): రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట సిరామిక్ ఫ్యాక్టరీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ బృందాలు సంయుక్తంగా దాడి నిర్వహించాయి.సిరామిక్ ఫ్యాక్టరీ ప్రాంతంలో దబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై దీకొండ రమేష్, ఆర్ఎస్సై ప్రవీణ్, రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ సిబ్బందితో కలిసి స్థావరాన్ని చుట్టుముట్టారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిలో నాతడి రామ మహేందర్ (విద్యానగర్, మంచిర్యాల), మల్ల కేదారి (బొక్కలగుట్ట), తూడి శ్రీనివాస్ (బీ-జోన్, రామకృష్ణాపూర్), తాండ్ర సుధాకర్ (మందమర్రి), షేక్ చాంద్ పాషా (రామకృష్ణాపూర్), గన్నవేని సుధాకర్ (గద్దెరగడి, మంచిర్యాల) ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.25,890 నగదు, ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.పేకాట, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో రీ-సర్వేల కలకలం ...!

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): కందుకూరు రెవెన్యూ డివిజన్ లో రీ-సర్వే పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఎట్టకేలకు ఆర్డివో జగదీశ్వర్ రెడ్డి కన్నెర్ర చేశారు. రీ-సర్వేలో రికార్డుల తారుమారు, సరిహద్దుల వివాదాలు, ఫిర్యాదులపై చర్యలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు ఆర్ డి వో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఆఫ్ సర్వే, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జి పి వో లు హాజరయ్యారు.అసలు జరుగుతున్నది ఏమిటి..? క్రైమ్ మిర్రర్ కు అందిన సమాచారం ప్రకారం.. రీ-సర్వేలో పలు చోట్ల పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరి భూమి మరొకరి పేరు మీదకు వెళ్లిపోవడం సరిహద్దులు మారిపోవడం,రికార్డుల్లో లేని మార్పులు చోటు చేసుకోవడం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్ లో ఉండటం,దీంతో బాధిత రైతులు తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.

అధికారులకు ఇచ్చిన షాక్ ఇచ్చిన ఆర్ డి వో..

సమావేశంలో ఆర్ డి వో అధికారులను నిలదీసినట్టు తెలిసింది. ముఖ్యంగా ఈ విషయాలపై సీరియస్ గా హెచ్చరించారు.రీ-సర్వేలో ప్రతి అంశాన్ని ప్రభుత్వ ఎస్ ఓ పి ప్రకారం మాత్రమే పరిష్కరించాలి. నిబంధనలు దాటి చేసిన ప్రతి పనికి బాధ్యులై ఉంటారని హెచ్చరించారు.

రికార్డు లేకుండా నిర్ణయం వద్దు...!

కేవలం మాటల ఆధారంగా కాదు.. ఒరిజినల్ రికార్డులు, సర్వే మ్యాపులు, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

పెండింగ్ ఫైళ్లపై లెక్క తేల్చాలి..



ఎన్ని ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయి? ఎందుకు పరిష్కారం కాలేదు? అంటూ ఒక్కో మండలం లెక్క తీసుకున్నట్టు సమాచారం.సమన్వయం లేకపోతే చర్యలు:తహసీల్దార్ – సర్వే – ఆర్ ఐ – జి పి వో మధ్య సమన్వయం లోపిస్తే పనులు ఆగిపోతాయని, ఇకపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.

రైతులకు భరోసా.. దొంగలకు హెచ్చరిక..

ప్రజలకు రీ-సర్వే సేవలు పారదర్శకంగా, న్యాయబద్ధంగా, సకాలంలో అందాలని ఆర్ డి వో స్పష్టం చేశారు. రైతుల భూముల విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే, వారిని వదిలేది లేదనే సంకేతాలు ఈ సమావేశంలో కనిపించాయి.

క్రైమ్ మిర్రర్ ప్రశ్న...

ఆర్ డి వో సమీక్ష చేసారు.. మరి ఇప్పటివరకు తప్పుడు సర్వే చేసిన అధికారులపై చర్యలు ఎప్పుడు..? పెండింగ్ ఫిర్యాదులకు పరిష్కారం ఎప్పుడు..? కందుకూరు,మహేశ్వరం ప్రజలు ఎదురు చూస్తున్నారు.



జాన్ పహాడ్ చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు!

క్రైమ్ మిర్రర్, పాలకీడు పాలకీడు మండల పరిధిలోని జాన్ పహాడ్ చెరువులో రైల్వే లైన్ నిర్మాణం కోసం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ పాలకీడు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ నరి నాయక్, దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్, సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ కలిసి అధికారులకు ఫిర్యాదు అందజేసి, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చెందిన చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాంటప్పుడు రైల్వే లైన్ నిర్మాణం పేరుతో చెరువులో మట్టిని ఎవరి అనుమతితో తవ్వుతున్నారని ప్రశ్నించారు. మట్టి తవ్వకాలకు ఏ ప్రభుత్వ శాఖ అనుమతులు ఇచ్చింది? ఎంత పరిమాణంలో మట్టిని తవ్వి తరలిస్తున్నారు? అనే వివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: అదనపు కలెక్టర్ చంద్రయ్య

బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్

అవగాహన గోడప్రతులను ఆవిష్కరించిన డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల, నవంబర్ 27 (క్రైమ్ మిర్రర్): 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' (బాల్య వివాహాల రహిత భారత్) లక్ష్యంగా 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' సౌజన్యంతో, 'డ్రీమ్ సొసైటీ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద అదనపు కలెక్టర్ చంద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఇతర అధికారులతో కలిసి అవగాహన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బాల్య వివాహ నిరోధక చట్టం–2006 ప్రకారం చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం, అందుకు సహకరించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. జిల్లాలోని నెన్నెల, కన్నెపల్లి మండలాల్లో బాల్య వివాహాల నివారణకు డ్రీమ్ సొసైటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

చిన్న వయసులో పెళ్లితో అనర్థాలు:

అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ఆడపిల్లలకు 18 ఏళ్లు, మగపిల్లలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల పిల్లల చదువు ఆగిపోవడంతో పాటు శారీరక, మానసిక, ఆర్థిక ఎదుగుదల కుంటుపడుతుందన్నారు. ముఖ్యంగా చిన్న వయసులో గర్భధారణ వల్ల రక్తహీనత, నెలలు నిండకముందే ప్రసవాలు, తక్కువ బరువుతో శిశువుల జననం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తి తల్లీబిడ్డల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వివరించారు. ఈ రెండు మండలాల్లోని ప్రతి గ్రామంలో డ్రీమ్ ఎన్జీవో ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు దేశ్‌పాండే, డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్, డీడబ్ల్యూఓ, కార్మిక, ఆరోగ్య, మహిళా సాధికారత, డీఆర్డీఏ, డీసీపీయూ శాఖల అధికారులు, పోషణ అభియాన్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రీమ్ సొసైటీ తరపున జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు, సంతోష్, కోఆర్డినేటర్లు సుజాత, నాగేష్ తదితరులు హాజరయ్యారు.



సంక్షేమ హాస్టల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 27: సంగారెడ్డి జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. లక్ష్మణ్, టి. అర్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని పలు సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్ల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు కావడం లేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకుల వినతిపై డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలిస్తానని, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, డిప్యూటీ డైరెక్టర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వానం

ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించిన వెదిరె బ్రదర్స్

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండలములోని కొంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని వెదిరె బ్రదర్స్ ఆహ్వానించారు.దివంగత వెదిరె పూలమ్మ, మధుసూదన్ రెడ్డిల జ్ఞాపకార్థం వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి, వైస్ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. వారి ఆహ్వానానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి,2026 డిసెంబర్ 5వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమానికి హాజరయ్యేందుకు సమయం కేటాయించినట్లు తెలిపారు..ఈ సందర్భంగా వెదిరె బ్రదర్స్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సంకు శంకర్, జీడిమడ్ల దశరథ పాల్గొన్నారు.

పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

కరువు 2026 సర్వేలో భాగంగా జమస్తాన్ పల్లిలో క్షేత్రస్థాయి పర్యటన

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో కరువు 2026 సర్వేలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఉల్లోజు వినోద్ కుమార్ పత్తి పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాన్ని అంచనా వేస్తున్న విధానాన్ని సమీక్షించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సంబంధించిన పంట నష్టం వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేసే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ, గ్రామ సర్పంచ్ అందుగుల నరసమ్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వాములకు నిత్య అన్నదానం

తోర్పునూరి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ సన్నిధానం నిత్య అన్నప్రసాద వితరణ

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ సన్నిధానం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమములో భాగముగా 12వ రోజు

"అన్నం పరబ్రహ్మ స్వరూపం.. స్వాములకు చేసే అన్నదానం జన్మజన్మల పుణ్యఫలం!"

"అన్ని దానములందు అన్నదానమే మిన్న..

"సకల జీవుల ఆకలి తీర్చే అన్నపూర్ణేశ్వరి కృపతో.. స్వాములకు మహా అన్నప్రసాద వితరణ."సకల దేవతల కృపాకటాక్షాలతో. భక్తిశ్రద్ధలతో మాల ధరించిన అయ్యప్ప స్వాములకు, ఇతర దీక్షాపరులకు మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది....ఈ పవిత్రమైన సేవా కార్యక్రమాన్ని మలిగే శ్రీను గురుస్వామి సన్నిధానం స్వామి చింతల సుధాకర్ రెడ్డి గురుస్వామి శ్రావ్య దంపతుల కుమారుడు ప్రభంజన్ రెడ్డి కన్నె స్వామి గా మలవేసినందుకు వారి సోదరి తనుశ్రీ వారి తాత నానమ్మ యాదిరెడ్డి రాములమ్మ వారి శ్రేయోభిలాషులు దాతలుగా వ్యవహరించి, స్వాములకు అన్నప్రసాదాలను వడ్డించారు. అనంతరం ఆలయ అర్చకులు, స్వాములు దాతల కుటుంబానికి ఆశీర్వచనాలు అందజేశారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారికి వారి కుటుంబానికి ఆయురు ఆరోగ్యాలు అష్ట అయి ఆయుశ్వర్యలు ప్రసాదించాలి అని మనసారా



అయ్యప్ప స్వామి నీ కోరుకుంటు. ఈ కార్యక్రమంలో సన్నిధానం స్వాములు చెరుకు అశోక్ గౌడ్ గురుస్వామి చెవగొని మహేష్ గౌడ్ గురుస్వామి కళ్ళెం నాగరాజు గౌడ్ గురుస్వామి అల్లి కృష్ణ గురుస్వామి వరగంటి వెంకటేష్ గౌడ్ గురుస్వామి మరగోని గణేష్ గౌడ్ గురుస్వామి సావ్వోజు మల్లేష్ చారి గురుస్వామి ఐతగోనీ శ్రీను గురుస్వామి వంగూరి శ్రీను గురుస్వామి చెరుకు రాము గౌడ్ గురుస్వామి ఉప్మగుల శ్రీశైలం గౌడ్ గురుస్వామి సందగల్ల సతీష్ మలిగే రవి సన్నిధానం స్వాములు పోల్డాస్ రాజు చెవగొని గణేష్ మీసాల శ్రీకాంత్ మార్గం శేఖర్ మొదిలా రవి తోర్పునురి రవి గౌడ్ సాయి గౌడ్ ములుగూరి కళ్యాణ్ మాదగోని ప్రవీణ్ ఎస్ ఎస్ స్వామి చెరుకు చైతన్య తిగుళ్ళ ప్రవీణ్ బొంగు ప్రవీణ్ శ్రవణ్ స్వామి ఉప్మగుల వెంకటేష్ బోసు తోర్పునూరి సాయి శివ పరుశు రాం తదితరులు పాల్గొన్నారు బాలాజీ రామకృష్ణ దేవాలయం ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, దేవాలయం కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి



జాతీయ మాల మహానాడు డిమాండ్..

నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్: రోస్టర్ విధానాన్ని సవరించుటకై, ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్ సాధనకై జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న నల్లగొండలోని గడియారం సెంటర్లో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ మెంబర్ గోలి సైదులు, రాష్ట్ర కార్యదర్శి తెలగ మల్ల యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్లను 15శాతం నుండి 18శాతం కి పెంచి ఎస్టీ రిజర్వేషన్లను 12శాతం అమలు చేయాలన్నారు. అదేవిధంగా అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వ కాంట్రాక్టులలో రిజర్వేషన్ కల్పించాలన్నారు.ప్రభుత్వ ప్రొక్యూర్మెంట్ కొనుగోళ్లు పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18శాతం ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించి ఇల్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు.గత ప్రభుత్వాలు గుంజుకున్న అసైన్డ్ భూములను తిరిగి అసలైన లబ్ధిదారులకు అప్పగించడం ఆ భూములపై పూర్తి యాజమాన్య విక్రయించుకునే హక్కులు ఇచ్చి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ అటవీ హక్కుల చట్టం కింద శాశ్వత పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీ కి,తండా అభివృద్ధికి ఏటా రూ. 25 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించకుండా కఠినమైన చట్టం తీసుకొచ్చి, జనాభా దామాషా ప్రకారం నిధులు విడుదల చేయాలన్నారు.ఎస్సీలలో ఉపకులాల అభివృద్ధి కోసం మాదిగ, మాల, ఇతర ఉపకులాలకు కలిపి 3 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎస్టీలలో లంబాడా, కోయ, గోండు, ఇతర ఆదివాసీ తెగల కోసం 3 ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ లోని 12 హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఎస్సీ గ్రూప్ త్రీ లో ఉన్న మాల ఇతర 25 కులాల మొదటి రోస్టర్ పాయింట్ ను 22 నుంచి 16 లోకి మార్చాలని కోరారు. ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు చట్టబద్ధమైన న్యాయమైన హక్కులను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. విద్య ఉపాధి నైపుణ్య అభివృద్ధి స్వయం ఉపాధి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ నిధులను కేటాయించి పారదర్శకంగా వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ హక్కుల సాధన కోసం నల్లగొండలో నిర్వహించే మహాసభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్కి కిరణ్, తెలగమల్ల చిన్న ఏడుకొండలు, యాదయ్య, చంటిబాబు, పుల్లయ్య, నీరుడు నాగయ్య, పట్టేటి రవి, పెరమళ్ళ చంద్రయ్య, రేఖలచిన బిక్షం, గాదరి భద్రాచలం, గురు ప్రసాద్, తెలగ మల్ల కమలమ్మ, భూలక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మమ్మ,బొప్పని లక్ష్మి, వెంకమ్మ, జాకెటి వెంకటమ్మ, పలికి లక్ష్మమ్మ, ప్రేమ్చంద్, గోలి శీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ

క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో శుక్రవారం అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించిన భక్తులు ములుగు లలిత స్వర్గీయ మల్లికార్జున రావు వారి కుమారుడు ఎం ఎస్ వి ప్రసాద్ గురు స్వామి అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గుర్రం వెంకటేశం విమల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు గత సంవత్సరం కూడా అన్నప్రసాద్ వితరణ చేశాము ఈ సంవత్సరం మళ్లీ అయ్యప్ప భక్తులకు అన్న వితరణ నిర్వహించడం చాలా ఆత్మ తృప్తి సంతోషాన్ని కలిగిస్తుంది తెలియజేశారు ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ చేసే శక్తిని భక్తిని స్వామి ఇవ్వాలని దేవాలయంలో కోరుకోవడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాజీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్ గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురు స్వామి కంచరకుంట్ల



వెంకటరెడ్డి గురుస్వామి , చింతల సాయిలు దేవాలయ కమిటీ మాజీ ప్రధాని కార్యదర్శి,తాడూరు పరమేష్ గురుస్వామి, బొడిగె బాలకృష్ణ స్వామి, పెద్ద గోని రమేష్ గౌడ్ గురు స్వామి, బోరం రాజశేఖర్ రెడ్డి గురుస్వామి, సుక్క సుదర్శన్ గురుస్వామి, బాలగోని మల్లేష్ గురు స్వామి, ఉష్కగుల నాగరాజు స్వామి, పాలమాకుల అశోక్ గురుస్వామి, బుర్ర శివకుమార్ స్వామి, పల్లె కాడు దర్శన్ స్వామి, బాలగోని రాముస్వామి, బాలగోని లక్ష్మణస్వామి,బొడ్డు రాజేందర్ రెడ్డి, సామ్రాట్ స్వామి,చిన్ని కృష్ణ స్వామి, ఇమ్మడి ఈశ్వర్ స్వామి ఓర్సు రాజ స్వామి, విక్రమ్ కన్నె స్వామి, బోరెం శేఖర్ రెడ్డి స్వామి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

ప్రజా ప్రయోజనాల కోసమే 550 ఎకరాల ప్రభుత్వ భూమిని వినియోగించాలి.

- 20 ఏళ్ల నాటి మాస్టర్ ప్లాన్ రోడ్డును పునరుద్ధరించాలి
- స్టాలిన్ నగర్‌లో 'లక్ష సంతకాల ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్
- ప్రస్తుత 2025 ఆర్‌డీపీ (ఆర్ డీ పీ) వల్ల 132 ఆస్తులు, ఆలయాలకు ముప్పుతో పాటు రూ. 400 కోట్ల ఇంధన నష్టం వాటిల్లుతుందని ఆందోళన...

క్రైమ్ మిర్రర్ మియాపూర్: మియాపూర్ పరిధిలోని ప్రభుత్వ 550 భూముల అమ్మకాన్ని నిరసిస్తూ మరియు ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలను సూచిస్తూ భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

550 ఎకరాల ప్రభుత్వ భూమిపై లక్ష సంతకాల సేకరణ:

మియాపూర్‌లోని ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంతి నగర్, పి.ఏ. నగర్ ప్రాంతాలలో విస్తరించి ఉన్న 550 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం విక్రయించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ స్టాలిన్ నగర్‌లో 'లక్ష సంతకాల ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 550 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యక్తులకు అమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ భూమి స్థానిక ప్రజలకే చెందాలని, జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమిని విక్రయించకుండా స్థానిక ప్రజల అవసరాల కోసం ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, విద్యా సంస్థలు మరియు పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాత మాస్టర్ ప్లాన్ రోడ్డును పునరుద్ధరించాలి:

అంతకుముందు మియాపూర్ ఎక్స్ రోడ్‌లోని శ్రీ చైతన్య కళాశాల పరిసర ప్రాంతాలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీ నివారణ మరియు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ ప్రణాళికలపై వారు



మీడియాతో మాట్లాడుతూ, 20 ఏళ్ల నాటి పాత మాస్టర్ ప్లాన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బొల్లారం నుండి మియాపూర్ జంక్షన్, చైతన్య కళాశాల అండర్‌పాస్ మీదుగా మాతృశ్రీ నగర్ పక్కనుండి హఫీజ్‌పేట్‌కు నేరుగా 1.4 కిలోమీటర్ల రోడ్డును నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రస్తుత 2025 రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఆర్ డీ పీ) అమలు చేస్తే 132 ఆస్తులు మరియు పలు ఆలయాలు కూల్చివేతకు గురయ్యే ప్రమాదం ఉందని, అంతేకాకుండా వాహనదారులకు సుమారు రూ. 400 కోట్ల మేర ఇంధన నష్టం వాటిల్లుతుందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. తాము సూచిస్తున్న ప్రత్యామ్నాయ ప్రణాళికను అమలు చేయడం వల్ల ప్రజల ఆస్తులకు నష్టం జరగకుండా ఉండటమే కాకుండా, ప్రభుత్వానికి రూ. 100 నుండి 200 కోట్ల వరకు ప్రజాధనం ఆదా అవుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ స్థానిక నాయకులు మహేష్ యాదవ్ , నాగులు గౌడ్ , లక్ష్మణ్ , రామరాజు రామ్ రెడ్డి రాజేష్ గౌడ్ ,జితేందర్ గణేష్, ముఖేష్,వేణుగోపాల్ రెడ్డి, సమ్మెట ప్రసాద్ , మాణిక్ రావు , విజయేందర్ , పద్మా, మంజుల కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ హవా.. 11 పతకాలతో సత్తా చాటిన పోలీసులు.

క్రైమ్ మిర్రర్ మాదాపూర్ : హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ డ్యూటీ మీట్-2026లో సైబరాబాద్ పోలీసులు 11 పతకాలతో సత్తా చాటారు. నవంబర్ 23 నుంచి 26 వరకు తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన పోటీల్లో సైబరాబాద్ బృందం 5 స్వర్ణ, 4 రజత, 2 కాంస్య పతకాలు సాధించింది. గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. ప్రేమ్‌సాగర్ ఒక్కరే 5 పతకాలు (3 స్వర్ణ, 2 రజత) సాధించి అందరినీ ఆకట్టుకున్నారు. మాదాపూర్ హెడ్ కానిస్టేబుల్ పి. మారుతి రజతం, కార్కు చెందిన ఎన్. రోహిణి, బి. వెంకటేష్ కాంస్యం సాధించారు. డాగ్ స్క్వాడ్‌లో ఎం. సత్యనారాయణ, ఫోటోగ్రఫీలో ఎ. అనిల్ కుమార్ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. పతక విజేతలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ అభినందించారు. స్వర్ణానికి రూ.50,000, రజతానికి రూ.40,000, కాంస్యానికి రూ.30,000 నగదు ప్రోత్సాహకం ప్రకటించారు.

మియాపూర్ ప్రజలకు అలర్ట్..

మరో 2 రోజులు నీటిలో రంగు మార్పు..

మరిగించే తాగాలని సూచన....

క్రైమ్ మిర్రర్ మియాపూర్: సింగూర్ వాటర్ లైన్ ద్వారా కొత్తగా గోదావరి నీటి సరఫరా ప్రారంభమైన నేపథ్యంలో మియాపూర్ ప్రాంతంలో మరో రెండు రోజుల పాటు నీటిలో కొంత రంగు మార్పు కనిపించే అవకాశం ఉందని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. గతంలో వినియోగంలో లేని పైప్‌లైన్‌ను తిరిగి ఉపయోగించడం వల్లనే ఈ రంగు మార్పు వస్తోందని అధికారులు వివరించారు. నీటిని ఇప్పటికే పరీక్షించిన తర్వాతే సరఫరా చేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందికరమైన రసాయనాలు లేదా మురుగు సంబంధిత సమస్యలు లేవని వాటర్ వర్క్స్ డీజీఎం తెలియచేశారు. రాబోయే రెండు రోజులు నీటిలో రంగు మార్పు కనిపించవచ్చని, ప్రజలు ముందుజాగ్రత్తగా తాగునీటిని మరిగించి, చల్లార్చి తాగాలని అధికారులు సూచించారు. ప్రజలకు సరైన సమాచారం అందించడం, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం తమ బాధ్యతని అధికారులు తెలిపారు.



108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): మండలంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ ను జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా మేనేజర్ రాజబాబు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో అత్యవసర మందులు, పరికరాలు సిద్ధంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రికార్డులను సరిగా నిర్వహించి అత్యవసర సమయంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. తనిఖీలో అంబులెన్స్ సిబ్బంది రామచంద్రయ్య, పైలట్ దీపక్ ఉన్నారు.

డయల్-112కు ఒక్క కాల్..

నిలిచిన ప్రాణం..

ఎచ్ సీ యు విద్యార్థిని కాపాడిన గచ్చిబౌలి పోలీసులు....

క్రైమ్ మిర్రర్ గచ్చిబౌలి: స్నేహితుడు కనిపించడం లేదనే ఒక్క ఫోన్ కాల్ ఓ విద్యార్థి ప్రాణాలను కాపాడింది. డయల్-112కు సమాచారం అందగానే గచ్చిబౌలి పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఎచ్ సీ యు లోని ఎల్ మెన్స్ హాస్టల్‌కు చేరుకున్నారు. 21 ఏళ్ల ఎం.ఎస్సీ సైకాలజీ 3వ సంవత్సరం విద్యార్థిని పోలీసులు సకాలంలో హాస్టల్ మూడో అంతస్తు నుంచి దూకేందుకు ప్రయత్నిస్తున్న 21 ఏళ్ల విద్యార్థిని పోలీసులు సకాలంలో అడ్డుకుని సురక్షితంగా కిందకు తీసుకువచ్చారు. ఆ తర్వాత మానసిక ఒత్తిడిలో ఉన్న విద్యార్థిని యూనివర్సిటీ వెల్ఫేర్ టీమ్‌కు అప్పగించి, కౌన్సెలింగ్ ఇప్పించారు. పోలీసుల సమయస్ఫూర్తికి యూనివర్సిటీ వర్గాలు అభినందనలు తెలిపాయి.



భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

- న్యామతాపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సుంకిరెడ్డి
- గ్రామస్తుల కోరిక మేరకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భరోసా

క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు (కడ్తాల్): న్యామతాపూర్ గ్రామంలోని శివాలయంలో శుక్రవారం నిర్వహించిన విఘ్నేశ్వర, నందీశ్వర విగ్రహాలు మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు కన్నులపండువగా సాగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సుంకిరెడ్డి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.పూజ కార్యక్రమాల అనంతరం గ్రామస్తులు తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఒక మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



దీనిపై వెంటనే స్పందించిన ఆయన, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. తమ విజ్ఞప్తికి తక్షణమే స్పందించి హామీ ఇచ్చిన సుంకిరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో సర్పంచ్ సుగుణ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ గోదాస్ మహేష్, విలేజ్ ప్రెసిడెంట్ ఎండీ ఫారుక్, సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చేకూరి యాదగిరి, గోదాసు జంగయ్య, మార్చా మల్లేష్, శ్రీశైలం, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం

- 220 మందికి కొత్త పింఛన్లు మంజూరు
- పింఛన్ల మంజూరుతో లబ్ధిదారుల కలలో ఆనందం
- సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ చిత్రపటాలకు పాలాభిషేకం

వనపర్తి నవంబర్ 27 క్రైమ్ మిర్రర్: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 220 మందికి చేయూత పింఛన్లు మంజూరు కావడంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పింఛన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యేలకు జీవితాంతం రుణపడి ఉంటాం

కొత్తగా పింఛన్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాలను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించిన



కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జమ్మలమ్మ, శివ సాయి, భాగ్యలక్ష్మి శివ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ సుధాకర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రామన్ గౌడ్, వినయ్, ఉత్తమ్ కుమార్, మేకల ఎల్లస్వామి, బాలరాజు, రంగం నరసింహ, సైకిల్, మాలపల్లె రాములు, ధూపం రంగస్వామి, కంచరాపల్లి బాల గౌడ్, వివిధ వార్డుల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరామ్ ఉపేందర్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గాల అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అంబేద్కర్ రాజ్యాంగం రాశారని గుర్తు చేశారు. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉపేందర్, నర్సింగ్ రావు, లక్ష్మీ ఆనంద్, నర్సింగ్,ఇస్మాయిల్, రమేష్, లక్ష్మణరావు, శ్రీనివాస్ గౌడ్, రాములు,ఎ. శ్రీకాంత్,మేకల నర్సింగరావు,మనోహర్, సల్ల శ్రీకాంత్,పుట్ట శ్రీనివాస్ , జంగరాజు, ఉమాపతి, నక్క శ్రీకాంత్, మల్లేష్, గణేష్, ఉదయ్ బాబు, జగమహేష్, రాజు,



వినయ్, శ్రీనివాస్, రామరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బత్తాయి రైతులకు ఉద్యాన శాఖ దిశానిర్దేశం

ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

శాస్త్రీయ సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

తిప్పాయిపల్లిలో బత్తాయి రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం



వనపర్తి, నవంబర్ 27 (క్రైమ్ మిర్రర్): బత్తాయి పంటలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నాణ్యమైన పండ్ల ఉత్పత్తి కోసం రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలని ఉద్యాన శాఖ అధికారులు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి నుంచి బత్తాయి తోటలను కాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామంలో రైతు చిన్నబాబు బత్తాయి తోటలో శుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, సమగ్ర పోషక యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు, ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.

డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్‌తో నీటి ఎద్దడికి చెక్

జిల్లా ఉద్యాన అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన పంటల అభివృద్ధికి అందిస్తున్న పథకాలు, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు.

వేరు కుళ్లు, గమ్మోసిస్ తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయి తోటల్లో వేరు కుళ్లు, గమ్మోసిస్, సిట్రస్ క్యాంకర్, నల్లి వంటి చీడపీడలు, తెగుళ్లను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని వివరించారు. తెగులు సోకిన మొక్కలకు తగిన చికిత్స అందించడంతో పాటు తోటల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పూత, పిందెలు రాలకుండా పోషకాల పిచికారీ

మోజెర్ల ఉద్యాన కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఖలధర్ బాబు మాట్లాడుతూ పూత, పిందెలు రాలకుండా సమతుల్య పోషక యాజమాన్యం పాటించాలని తెలిపారు. పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, మల్టీ మైక్రో న్యూట్రియెంట్స్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగం, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాముడు, ఉద్యాన అధికారి కృష్ణయ్య, ఉద్యాన విస్తరణ అధికారి బాలప్రకాష్, క్లస్టర్ ఆఫీసర్లు రవి, రాజు, పెబ్బేరు మండలానికి చెందిన బత్తాయి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులు పాటిస్తూ వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొని అధిక దిగుబడులు సాధించాలని అధికారులు రైతులకు పిలుపునిచ్చారు.



నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: మున్సిపాలిటీ పరిధిలోని జేపీ నగర్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ హుమ్లీ హన్మ నాయక్ కలిసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థిక సహకారం అందిస్తోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నూతన ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, యువ నాయకులు దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డా నాయకులను గుర్తిస్తాం

ఏఐసీసీ ఇంచార్జ్ బి ఎం సందీప్ కుమార్.

క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:- కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుని గుర్తించి పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేయాలనీ కోరుతూ శుక్రవారం గాంధీ భవన్ లో తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ కీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి ఏపూరి సతీష్ వినతి పత్రం ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. గత 30యేండ్ల రాజకీయ ప్రస్థానంలో బూత్ లెవల్ నుండి గ్రామ, మండల, జిల్లా స్థాయి లో పార్టీ కోసం చేసిన కార్యక్రమాలు, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు చేసిన ఆదేశాలను విజయవంతం చేసిన ప్రోగ్రామలను ఒక్కొక్కటిగా ఫొటోలతో చూసి అభినందించారు. క్రమశిక్షణ తో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను నాయకులను తప్పకుండ గుర్తించి పీసీసీ అధ్యక్షులకు ఆదేశాలు ఇస్తానని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో నీ సంక్షేమని ప్రజలకు తెలియజేయాలనీ మళ్ళీ రాష్ట్రంలో ప్రభుత్వాని తీసుకరావడానికి కృషి చేయాలనీ సూచించారు.



ఆమనగల్లు ట్రాఫిక్ పీఎస్‌ను తనిఖీ చేసిన జాయింట్ సీపీ చందనా దీప్తి

ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణపై అధికారులకు దిశానిర్దేశం



క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు: ఫ్యూచర్ సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్ & ట్రాఫిక్) జి. చందనా దీప్తి శుక్రవారం ఆమనగల్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌కు విచ్చేసిన ఆమెకు స్థానిక ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం స్టేషన్ ఆవరణను, వివిధ రికార్డులను జాయింట్ సీపీ పరిశీలించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నియంత్రణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై నిరంతరం అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

శిల్పారామం లో కళల సందడి..

భరతనాట్యం, కూచిపూడితో అలరించిన కళాకారులు....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: శిల్పారామం మాదాపూర్‌లో ఈరోజు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన కుమారి చిన్మయి మరియు కుమారి రక్షా తమ భరతనాట్య ప్రదర్శనలో లినర్తన గణపతిమ్, జతిస్వరం, గోకులంబుది శబ్దం, తిల్లాన అంశాలను అద్భుతంగా ప్రదర్శించి మెప్పించారు.అనంతరం స్రవంతి డాన్స్ స్కూల్ నాట్య గురువు శ్రీమతి స్రవంతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఇందులో లివినాయక కౌతం – మూషిక వాహన, అన్నమాచార్య కీర్తనలు, స్వాగతం కృష్ణ, అయిగిరినందిని, ఆలోకయే, మధురాష్టకం వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఆజ్ఞ, మొక్తిక, ప్రజ్ఞ, హేమాన్య, మధులిక, రిత్విక, నిత్య శ్రీ, మిధున, అధితిప్రియ, అనేక, అవికా తదితరులు పాల్గొని తమ నాట్య ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టక పోవడం సిగ్గుచేటు



క్రైమ్ మిర్రర్, మల్కాజగిరి : జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పత్రికా ప్రకటనల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి,సీతక్క, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఫోటోలు ప్రచురించి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఫోటో పెట్టకపోవడంపై దళిత, బహుజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆనంద్‌బాగ్ చౌరస్తాలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్, సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం రాసిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటో పెట్టకుండా పేపర్లలో ప్రకటనలు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, రాము యాదవ్, సిద్ధి రాములు, రామచెర్ల నర్సింగ్, రమేష్, ఉపేందర్, సతీష్, గంగాధర్, కృష్ణ, శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, బాబు, బిక్షపతి, నరహరి, చిట్టిబాబు, నర్సింగరావు, బైరు అనిల్ జంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

యువత హక్కుల సాధనకు పోరాటమే మార్గం

డిసెంబర్ 18 నుంచి ఇబ్రహీంపట్నంలో డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

ఆమనగల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

క్రైమ్ మిర్రర్,ఆమనగల్లు : నిరుద్యోగం, ఉపాధి లేమితో సతమతమవుతున్న యువత తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమనగల్ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్ అధ్యక్షతన డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

మహాసభలను జయప్రదం చేయాలి:

డిసెంబర్ 18, 19, 20 తేదీలలో ఇబ్రహీంపట్నంలో జరగనున్న డివైఎఫ్ఐ తెలంగాణ మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభల్లో నిరుద్యోగం, విద్య, సామాజిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఆమనగల్ ప్రాంత యువతీ యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని, స్థానిక సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య, సహాయ కార్యదర్శి ముకీత్, నాయకులు శ్రీకాంత్, మల్లేష్‌తో పాటు స్థానిక యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బోదునంపల్లి విద్యుత్ సమస్యకు చెక్

-రెండు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్): గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అధికారులు శుక్రవారం రెండు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి చెక్ పెట్టారు.మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన తక్షణమే స్పందించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి గ్రామంలో రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయించారు.సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్‌మెన్ శివ, వార్డు సభ్యులు పిప్పళ్ల నరేందర్, ఎదిరే అరుణమ్మ, గ్రామ నాయకులు ఎదిరే వెంకటేష్, కుమ్మరి బాల్‌రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోండి.

-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

-లేమామిడి లో ఉచిత కంటి వైద్య శిబిరం.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో ఎన్నారై గోగు వెంకటనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శంకర నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ సులోచన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాలకు వెళ్లకుండా తమ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ కంటి వైద్యానికి దూరంగా ఉన్న పేదలు, వృద్ధులకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్,పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, నాయకులు గోగు వెంకటనారాయణ రెడ్డి, శ్రీశైలం గౌడ్, అంజిరెడ్డి, జమాల్ ఖాన్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, యాదగిరి రావు, శ్రీశైలం, రాజు, ప్రేమ్ కుమార్ గౌడ్, రమేష్ యాదవ్, అమర్నాథ్ రెడ్డి, ధనుంజయ్ గౌడ్,కుమార్ గౌడ్, జగత్ రెడ్డి, బాసిత్, భరత్ రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ

వ్యవసాయ మోటార్లనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న దొంగలు

కేబుల్ వైర్ల దొంగలతో అన్నదాతల ఆందోళన



క్రైమ్ మిర్రర్,పాలకీడు: వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్ల చోరీలు ఇటీవల తీవ్ర కలకలం రేపుతున్నాయి. పంటలకు నీరందించే కీలక సమయంలో దొంగలు పొలాల వద్ద ఉన్న మోటార్లను, రాగి వైర్లను అపహరిస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండెబోయిన గూడెం గ్రామ పంచాయితీ పరిధిలో మోటార్ల విద్యుత్ తీగల చోరితో రైతులు ఇబ్బందుల పడిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.గుండె బోయిన గూడెం గ్రామ శివారు కృష్ణ నదిపై రైతులు ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్ల తీగలను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు రైతులు చెప్తున్నారు. గ్రామానికి చెందిన ముండ్ల మరియన్న ,దావీదు అను రైతులకు సంబంధించిన విద్యుత్ తీగలను కత్తిరించి సుమారు 200 అడుగులు పొడవు గల కాపర్ అల్యూమినియం దొంగిలించుకుపోయారాని పాలకీడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారనీ రైతులు తెలిపారు.చోరీ వల్ల ఇద్దరు రైతులకు సుమారు 80 వేలు వరకు ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, పంటకు నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే కృష్ణా నది తీర ప్రాంతంలో ఉన్న మరి కొంతమంది రైతుల విద్యుత్ తీగలను కూడా దొంగలించినట్లు పలువురు రైతులు వాపోతున్నారు. రైతుల వ్యవసాయ మోటార్లనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న దొంగలపై పోలీసు అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.





బడంగ్ పేట నగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బడంగ్ పేట నగర బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 ఆదివారం నాడు కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు మంగు రాఘవరావు, ప్రధాన కార్యదర్శి నందూరి ప్రకాష్, కోశాధికారి బళ్ళమూడి రాంబాబులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 ఆదివారం పద్మావతి అలమేలుమంగా సమేత స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం బడంగ్ పేటలో ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గోపూజ, ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు లలితా విష్ణు సహస్రనామ పారాయణం, 10 గంటల నుండి ఒంటిగంట వరకు సాంస్కృతిక కార్యక్రమాలు బ్రాహ్మణ పెద్దల ఉపన్యాసాలు, మధ్యాహ్నం ఒంటిగంట నుండి సమారాధన (వనభోజనాలు) కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. అధిక సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పట్టణాభివృద్ధికి ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలి

బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: కమిషనర్ మహమూద్ షేక్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: పట్టణ పరిధిలో పేరుకుపోయిన ఆస్తి పన్నులు, నీటి కుళాయి బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో ఆస్తి పన్నుల బకాయిలను వందశాతం వసూలు చేయాలని, నీటి కుళాయి బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని వ్యాపారులందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని, లైసెన్స్ ఫీజులను కూడా వసూలు చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ, ప్రజలు తమ పన్నులు, నీటి బిల్లులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిఎం ఎన్ రాధాకృష్ణ



మందమర్రి టౌన్ నవంబర్ 27 క్రైమ్ మిర్రర్: మందమర్రి సింగరేణి ఏరియాలోని వివిధ విభాగాల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పర్సనల్, అకౌంట్స్, సివిల్, ఐఈడీ విభాగాలకు చెందిన అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలతో పాటు పరిపాలనాపరమైన పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ మందమర్రి ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, డీజీఎం (ఐఈడీ) కె. కిరణ్ కుమార్, సివిల్ డీజీఎం మదీనా భాషతో పాటు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బాణాల అవినాష్ --కృతి నిశ్చితార్థ వేడుక

హాజరైన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ (తుర్కెమ్జాల్): కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో బాణాల అవినాష్, కృతి నిశ్చితార్థ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. తుర్కెమ్జాల్‌లోని అరుణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన, ఈ వేడుక ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల సీపీఐ సహాయ కార్యదర్శి, ఉజ్జిని అంజన్ రావు మేనల్లుడు బాణాల అవినాష్, కృతిల నిశ్చితార్థ కార్యక్రమానికి, పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై అవినాష్, కృతిలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన జీవితంలోకి అడుగుపెట్టనున్న జంటకు ఆశీస్సులు అందజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఆతిథ్య మర్యాదల మధ్య నిశ్చితార్థ వేడుక వైభవంగా సాగింది. రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో, ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అవినాష్, కృతిల నూతన జీవితానికి బంధువుల నోట శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, ఉజ్జిని రత్నాకర్ రావు, పల్లా రంగారెడ్డి తదితరులు వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గుర్రం కేశవులు

క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కలిశారు. నాగర్ కర్నూల్ జిల్లా మద్దిమడుగులో జరిగిన కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెలిపాడ్ వద్ద గుర్రం కేశవులు కలిశారు. ఈ సందర్భంగా గుర్రం కేశవులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం కేశవులు అంటూ బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మద్దిమడుగు దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు గుర్రం కేశవులు పాల్గొన్నారు.

నీలకంఠం విష్ణు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

రూ. 15 వేలు అందజేసి, అండగా ఉంటామని భరోసా

క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు : మండల కేంద్రానికి చెందిన నీలకంఠం విష్ణు ఇటీవల మృతి చెందగా, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా విష్ణు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ నాయకులు తమ వంతుగా సమకూర్చిన మొత్తం రూ. 15,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి రూ. 6,000, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ రూ. 3,000, మాజీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి రూ. 3,000, ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా రూ. 3,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలను త్వరగా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు దశరథం, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, నాయకులు ఆమంచ నరసింహారెడ్డి, మీసేవ మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

